మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి నివాళి



కేపీహెచ్‌బీకాలనీ చౌరస్తాలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వెంగళరావు, సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి: భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు, టీపీసీసీ సభ్యుడు డా. సత్యం శ్రీరంగం, గోపిశెట్టి రాఘవేంద్ర, బి బ్లాక్ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేంద్ర, ఎన్‌ఎస్‌యూఐ స్టేట్ జనరల్ సెక్రటరీ సయీద్ మిస్బా, మైనార్టీ చైర్మన్ అజీమ్, నాయకులు షఫీయుద్దీన్, సన్యాసిరావు, తెనాలి పంతులు, అబ్దుల్ రెహమాన్, వసంత, రూబెన్, రమణ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ చెరువు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి

కూకట్‌పల్లి: అల్లాపూర్ డివిజన్‌లోని మైసమ్మ చెరువును ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 84 ఎకరాలు ఉన్న ఈ చెరువు ప్రస్తుతం 40 ఎకరాలు కూడా లేకుండా కబ్జా చేశారన్నారు. వెంటనే కబ్జాపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కూకట్‌పల్లి ఎంఆర్‌ఓకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు రాఘవేంద్ర, ఎన్‌ఎస్‌యుఐ స్టేట్ జనరల్ సెక్రటరి సయీద్ మిస్బా, మైనార్టీ చైర్మన్ అజీమ్ బాయ్, షఫీయుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ, సంతోష్‌కుమార్, మూసాపేట అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, జావ ఆలీ, గురుమూర్తి, ఎలియాజ్, అక్బర్, ఉదయ్‌రావు, శివకుమార్, వేణు, రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

బాలానగర్: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ తెలంగాణ మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆదివారం సీపీఐ మండల కార్యదర్శి జి.కృష్ణ విడుదల చేశారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీనగర్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో పోస్టర్స్ విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రమజీవుల కోసం పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మనోచారి, రాములు, రాజు, శాంత, తిరుపతమ్మ, పాల్గొన్నారు.

లోటస్ సిల్వర్ జువెలరీ షోరూమ్ ప్రారంభం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని కేకేఆర్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో లోటస్ సిల్వర్ జువెలరీ మూడో షోరూమ్‌ను ఏర్పాటు చేశారు. బీజేపీ నాయకురాలు పాదూరి కరుణ ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ వేడుకలో పాదూరి శ్వేత, సినీనటులు ఉల్కా గుప్తా, సిరి హనుమంత్, ఆర్‌జే కాజల్, కుషిత కల్లాపు, వాసంతి, అమీక్షా పవర్ తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా అన్ని రకాల ఆభరణాలపైన 10శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



సమస్యల పరిష్కారానికి ఇంటింటికీ పాదయాత్ర



కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీకాలనీలో పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావు ఆదివారం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఎల్‌ఐజీ, ఎంఐజీ, హెచ్‌ఐజీ కాలనీల్లో పాదయాత్ర చేస్తూ కాలనీలోని సమస్యలను తెలుసుకుంటున్నానని తెలిపారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ స్థానికులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు దాదాపు పూర్తయ్యాయని అన్నారు. డివిజన్‌లో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆమెను కోరారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు వేయాల్సి ఉందని వాటిని కూడా త్వరగా వేసి పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి రంగమోహన్, పాతూరి గోపి, కట్టా నర్సింగరావు, తిరుపతిరావు, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, వాసువర్మ, లక్ష్మీ రాజ్యం, ధనలక్ష్మీ, రాజ్యలక్ష్మీ, అరుణ, దినేష్, రమణ, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీడీఈడబ్ల్యూ సెంటర్ ప్రారంభం

కుత్బుల్లాపూర్: పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సెంటర్స్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ విమెన్ (సీడీఈడబ్ల్యూ) సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ సీడీఈడబ్ల్యూ సెంటర్‌ను సోమవారం ఉదయం 11గంటలకు సైబరాబాద్ సీపీ స్టీఫెన్‌రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారని పేట్‌బషీరాబాద్ సీఐ ప్రశాంత్ ఓ ప్రకటనలో తెలిపారు.